క్లుప్తంగా

డబ్బులు ఇవ్వలేదని అలక..

బయ్యారం : తమకు డబ్బులు ఇవ్వకపోవడంతో ఓటు వేయబోమని మండలంలోని సత్యనారాయణపురం ఎస్సీకాలనీ వాసులు గురువారం ఓటు వేసేందుకు వెళ్లకుండా కొన్ని గంటలపాటు ఇంటి వద్దే ఆగిపోయారు. ఈ విషయం తెలుసుకున్న రాజకీయపార్టీల నాయకులు వారితో మాట్లాడి ఓటు వేసేలా చేశారు.

పోలింగ్ కేంద్రాల సందర్శన

దంతాలపల్లి : మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం జరిగిన పోలింగ్ కేంద్రాలను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాంచంద్రునాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఎన్నికల సరళిని తెలుసు కున్నారు. అలాగే మండల కేంద్రంలో ఎన్నికల కేంద్రాన్ని ఎన్నికల పర్యవేక్షణ అధికారి ఐఆర్ఎస్ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఎన్నికల విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎన్నికల సిబ్బందికి తగిన సూచనలు చేశారు.

8 గంటలవరకు కొనసాగిన పోలింగ్

దంతాలపల్లి మండలంలోని రేపోని గ్రామంలో నిర్వహించిన ఎన్నికలు రాత్రి 8 గంటల వరకు కొనసాగాయి. ఈ సందర్భంగా ఓటర్లు మాట్లాడుతూ ఎన్నికలకు ఉపయోగించిన ఈవీఎంలు ఆలస్యంగా పనిచేశాయని తెలిపారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల ఘర్షణ



దంతాలపల్లి : మండలకేంద్రంలోని పోలింగ్ కేంద్రంలో గురువారం జరిగిన ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య స్వల్ప ఘర్షణ నెలకొంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ మధ్యాహ్నం ఎన్నికల కేంద్రాన్ని సందర్శించారు. ఈ సమయంలో అతని వెంట కొంత మంది అనుచరులు కేంద్రం లోనికి వెళ్లారు. దీంతో కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే అభ్యర్థి ఒక్కరు మాత్రమే వెళ్లాలి.. అంత మంది ఎలా వెళ్తారనడంతో ఘర్షణకు దారితీసింది. ఇది గమనించిన పోలీసులు ఇరు వర్గాల కార్యకర్తలను చెదరగొట్టారు. కొంత దూరం వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు నినాదాలు చేసి అల్లరి సృష్టించారు. ఇంతలో అక్కడికి చేరుకున్న జిల్లా పోలీస్ అధికారి సంగ్రామ్‌సింగ్‌పాటిల్ అతని వెంట వచ్చిన పోలీసు అధికారులు బీఆర్ఎస్ కార్యకర్తలను పంపించారు.

'నాయకుల కష్టాన్ని మర్చి పోను'

మంగపేట: తన గెలుపునకు కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళల కష్టాన్ని తాను ఎప్పటికి మర్చిపోలేనని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సీతక్క అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గురువారం మండలానికి వచ్చిన సీతక్క కమలాపురం ఐఎస్‌టీయూసీ కార్యాలయానికి వచ్చి పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా మండలంలో జరిగిన ఓటింగ్ పరిస్థితిపై కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య ఇతర నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, మహిళలు సీతక్కను కలిసి గెలుపు ఖాయమని మండలంలో ఐదు వేల ఓట్ల మెజారిటీ వస్తుందని దీమా వ్యక్తం చేస్తూ టపాసులు పేల్చారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. తన విజయం సాధిస్తే మీఅందరి కృషి ఫలితమేనన్నారు. సీతక్క వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పటేల్, రాజకీయ సామాజిక వేత్త(న్యాయవాది)సాయిని నరేందర్, ఆపార్టీ నాయకులు చింతా పున్నారావు, పరమాత్మ, సురేష్, వేమ సురేష్, గూడబోయిన సురేష్, పెద్ది నర్సింహారావు, భగవాన్‌రెడ్డి, వల్లెపల్లి శివప్రసాద్, ఇస్సార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు వేసి వస్తుండగా ప్రమాదం

గీసుకొండ: మండలంలోని కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి ఆర్చ్‌గేట్ సమీపంలో వరంగల్-నర్సంపేట రహదారిపై గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఖానాపురం మండలం రంగంపేటకు చెందిన వి.రవీందర్, ఆయన భార్య మానస, కుమారులు హర్షవర్ధన్, చైతన్య గ్రామంలో ఓటు వేసి వస్తుండగా సాయంత్రం వరంగల్ వైపు నుంచి వస్తున్న వారి బైక్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో మానసకు తీవ్ర గాయాలు కాగా మిగతా వారికి స్వల్ప గాయాలు కాగా వారికి చికిత్స అందిస్తున్నారు. పోలీసుల సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

వృద్ధులకు చేయూత

శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో తెలంగాణ జాగృతి యువజన నాయకుడు, సామాజిక సేవకుడు అమ్మ అశోక్ గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వృద్ధులకు చేయూతనిచ్చాడు. పోలింగ్ కేంద్రానికి చేతుల్లో ఎత్తుకెళ్లి ఓటు వేయించాడు. శాయంపేట గ్రామంలో ప్రదీప్ ఎన్నికల ముగింపు సమయానికి ఒక నిమిషం ముందు వస్తున్న వృద్ధురాలిని ఓటు వేయించడానికి చేతులపై పోలింగ్ కేంద్రానికి ఎత్తుకెళ్లి ఓటు వేయించాడు.

మహబూబాబాద్ అర్బన్: జమాండ్లపల్లి పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో ఉన్న ఓటర్లు



దోర్నకల్: ఎస్సీ బీసీ కాలనీ పోలింగ్ కేంద్రం వద్ద ఎండలో నిల్చున్న ఓటర్లు



మహబూబాబాద్ అర్బన్: ఓటు వేసిన జమాండ్లపల్లి యువకులు



ప్రశాంతంగా పోలింగ్



గూడూరు: హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రానికి వస్తున్న వృద్ధురాలు.. దివ్యాంగురాలు



గంగారంలో ఓటు వేసిన మహిళలు



మరిపెడ: కొత్త ఓటర్లకు స్వాగతం పలుకుతున్న కమిషనర్



గార్ల: సీతంపేటలో బారులుదీరిన ఓటర్లు



గంగారం : కోమట్లగూడెం పాఠశాలలో ఓటు వేసేందుకు బారులుదీరిన ప్రజలు



మహబూబాబాద్ రూరల్: గుండాలగడ్డతండాలో మందులు ఇస్తున్న వైద్యసిబ్బంది



తొర్రూరు: మాటేడులో..



పెద్దవంగర మండల కేంద్రంలో..



ఓటు హక్కు వినియోగించుకున్న యువతులు



దోర్నకల్: మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువకులు



నర్సింహులపేట: జయపురం పోలింగ్ కేంద్రంలో రాత్రి వేళ క్యూలో ఉన్న ఓటర్లు

కొత్తగూడ : ఏజెన్సీలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతం కావడంతో ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరుగుతాయోనని అధికారులు ఆందోళన చెందారు. ఎన్నికలు ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మండంలోని వేలుబెల్లి, ఎంచగూడెం గ్రామాల్లో ఈవీఎంలు గంట పాటు మొరాయించాయి. అధికారులు, ఓటర్లు మరో ఈవీఎం తీసుకు వచ్చే వరకు వేచి ఉండాల్సి వచ్చింది. మరో ఈవీఎం అధికారులు సమకూర్చి ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకున్నారు. మండలంలో 9759 పురుష ఓటర్లు, 9,995 మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 86శాతం ఓట్లు నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.



గుండాలగడ్డ తండాలో ఓటు వేసిన జెడ్పీటీసీ లునావత్ ప్రియాంక

దంతాలపల్లి : మండలకేంద్రంలో గల 12 పోలింగ్ బూత్‌లో 5 నిమిషాల పాటు ఈవీఎం మొరాయించగా అధికారులు రిపేరు చేయడంతో యథావిధిగా కొనసాగింది.

కురవిలో..

కురవి : కురవి, సీరోలు మండలాల్లోని అన్ని గ్రామాల్లో శాసనసభకు గురువారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు. కురవి మండలంలోని పెద్ద తండాలో రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్ క్యూలో నిలుచుని తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కురవిలో మోడల్ పోలింగ్ కేంద్రానికి ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లకు పూలు చల్లి ఆహ్వానించారు. కురవిలో పోలింగ్ సరళిని మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత పరిశీలించి కార్యకర్తలతో మాట్లాడారు. భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సీరోలు మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ వి.వెంకటరెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కురవిలోని 57వ బూత్‌లో 6.45 గంటల వరకు పోలింగ్ జరిగింది. జిల్లా పోలీసులు, భద్రతా సిబ్బందితో కలసి భారీ బందోబస్తుతో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

చిన్నగూడూరు : మండల వ్యాప్తంగా 15 పోలింగ్ కేంద్రాల్లో జరిగిన పోలింగ్‌లో 90 శాతం పోలింగ్ నమోదైనట్లు తహసీల్దార్ మహబూబ్ అలీ తెలిపారు. ఉగ్గంపల్లిలో డోర్నకల్ బీఆర్ఎస్ అభ్యర్థి రెడ్యానాయక్ స్వగ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మహబూబాబాద్ రూరల్ / మహబూబాబాద్ అర్బన్: అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గురువారం ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు వచ్చి బారులుదీరారు. ఎన్నికల కోసం సమీప పాఠశాల భవనాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



తొర్రూరు: సోమారపుకుంట తండాలో..

ఎన్నికల అధికారులు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న శ్రీకాంత్ రెడ్డి

మహబూబాబాద్ రూరల్ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రెడ్యాల గ్రామ సర్పంచ్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి, బిందురెడ్డి దంపతులు వారి స్వస్థలమైన మహబూబాబాద్ మండలంలోని రెడ్యాలలో గురువారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మండలంలో 84.45 పోలింగ్ నమోదు

గంగారం : మండలంలో మొత్తం 84.45 శాతం పోలింగ్ నమోదు అయింది. మండలంలో మొత్తం 8,820 ఓటర్లు ఉండగా 7,449 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. మండలంలో ప్రశాంతంగా ముగిశాయి. సీపీఐ(ఎంఎల్) ములుగు నియోజకవర్గ అభ్యర్థి వజ్జ సమ్మక్క పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

నెల్లికుదురు: మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ సంగ్రాం పాటిల్ సందర్శించారు. సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి బట్టు బిన్నమ్మ తన స్వగ్రామం రావిరాలలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు శంకర్ నాయక్, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్యా మురళి నాయక్, పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. మండలంలోని మేచరాజుపల్లిలో 68 పోలింగ్ బూత్‌లో ఈవీఎం గంట సేపు మొరాయించింది. నైనాల గ్రామానికి చెందిన దంపతులు హైదరాబాద్‌లో ఉంటూ కేవలం ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం మోటార్ సైకిల్‌పై వచ్చి వెళ్లారు.

బయ్యారంలో..

బయ్యారం: మండలంలోని 43 పోలింగ్ బూత్‌ల్లో గురువారం నిర్వహించిన ఇల్లందు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. బయ్యారం మండలకేంద్రం, కొత్తపేట, నారాయణపురం గ్రామాల్లోని కొన్ని పోలింగ్ బూత్‌ల్లో ఈవీఎంలు ప్రారంభంలో మొరాయించగా ఆ తర్వాత సాంకేతిక సిబ్బంది సరిచేయడంతో పోలింగ్ కొనసాగింది. పోలింగ్ జరుగుతున్న తీరును ఏఎస్పీ నరేష్‌నాయక్, డీఎస్పీ సత్యనారాయణ, గార్ల-బయ్యారం సీఐ బాబురావు, ఎస్సై ఉపేందర్



మరిపెడ మండల కేంద్రంలో..

పరిశీలించారు.

గూడూరులో..

గూడూరు : మండలంలోని 51 పోలింగ్ బూత్‌లలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో మొత్తం 46,591 మంది ఓటర్లు ఉన్నారు. మండలంలోని మచ్చర్ల శివారు తార్యతండాకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి జాటోత్ హుస్సేన్‌నాయక్ స్వగ్రామంలోని పోలింగ్ కేంద్రంలో కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు.

మరిపెడలో..

మరిపెడ : డోర్నకల్ నియోజక వర్గ పరిధిలో మధ్యాహ్నం 3గంటల వరకు 67.67శాతం పోలింగ్ నమోదు అయింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్, భార్య ప్రమీల మరిపెడలోని 22వ బూత్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మున్సిపల్ కమిషనర్ రాజు కొత్త ఓటర్లకు పుష్పగుచ్ఛాలందించి స్వాగతం పలికారు. వృద్ధ ఓటర్లను సత్కరించారు.

మరిపెడ రూరల్: మరిపెడ మండలంలోని ఎల్లంపేట ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మూడు బూత్‌ల్లో ప్రజలు భారీగా తరలివచ్చి బారులుదీరారు. వీరారంలోని 184 బూత్‌లో ఉదయం నుంచి మహిళా ఓటర్లు బారులు దీరారు. కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పాటు అయినప్పటికి బూత్‌లు ఏర్పాటు చేయకపోవడంతో ఉమ్మడి జీపీకి వెళ్లి ఓటు వేశారు. మండలంలోని వెంకట్‌తండా పంచాయతీ పరిధిలో తన భర్తతో కలిసి ఓటు వేసిన డోర్నకల్ బీఎస్పీ అభ్యర్థి గుగులోత్ పార్వతి. తండ ధర్మారంలో ఎంపీపీ గుగులోత్ అరుణ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. దంటకుంటతండాలో ఓట్లు వేసిన గిరిజన యువత ఓటర్లకు ఎండ వేడిమి నుంచి రక్షణ కోసం అన్ని బూత్‌లో అధికారులు టెంట్లు ఏర్పాటు చేశారు.

ఈవీఎంల మొరాయింపు

గార్ల : మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు గంటపాటు మొరాయించగా, తర్వాత పోలింగ్ కొనసాగింది. ఎన్నికల అధికారులు వృద్ధులకు, దివ్యాంగులకు వీల్‌చైర్లు ఏర్పాటు చేశారు. మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వృద్ధుడు పోలంపల్లి వెంకయ్య ఓటు వేసేందుకు వచ్చి కిందపడి అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో అతనికి సీపీఆర్ చేసి హుటాహుటిన ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. గార్ల, సీతంపేట, పుల్లూరు గ్రామాల్లోని



గూడూరులో..



బయ్యారం మండలంలోని జగ్గుతండాలో..



దంతాలపల్లిలో..

పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు గంట పాటు మొరాయించడంతో క్యూలో ఉన్న ఓటర్లు ఇబ్బందులకు గురయ్యారు.

దోర్నకల్‌లో..

డోర్నకల్: డోర్నకల్ మున్సిపల్ పరిధిలోని పది పోలింగ్ బూత్‌లతో పాటు మండలంలోని 31 బూత్‌లు, సీరోలు మండల పరిధిలోని ఆరు బూత్‌లలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మల్లాయికుంటతండాలో పోలింగ్ కేంద్రం వద్ద ఇరువర్గాల మధ్య గొడవ జరగ్గా అక్కడే విధుల్లో ఉన్న కానిస్టేబల్ వారికి సర్ది చెప్పి పంపించారు. చిలుకోడు గ్రామంలోని 171 బూత్‌లో ఈవీఎం మొరాయించడంతో గంటపాటు పోలింగ్ నిలవడంతో ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. డోర్నకల్‌లోని 163వ బూత్‌లో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

పెద్దవంగరలో..

పెద్దవంగర : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో 24,990 ఓటర్లు ఉండగా సుమారు 21,315 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 85.3 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి



కేసముద్రం: సాయంత్రం 5గంటలలోపు వచ్చిన ఓటర్లకు స్లిప్‌లు ఇస్తున్న ఎన్నికల అధికారి

ఎర్రబెల్లి దయాకర్‌రావు, కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి, బీజేపీ అభ్యర్థి లేగ రామ్మోహన్‌రెడ్డి మండలంలోని పలు గ్రామాల పోలింగ్ సరళిని పరిశీలించారు. మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో ఆరోగ్య శ్రీ ట్రస్టు చైర్మన్ డాక్టర్ ఎన్.సుధాకర్‌రావు కుటుంబ సభ్యులతో కలసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

తొర్రూరులో..

తొర్రూరు/తొర్రూరు రూరల్ : తొర్రూరు పట్టణంతో పాటు 29 గ్రామాల్లో 80 శాతం మేర ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయా గ్రామాల్లోని 57 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు సాఫీగా నిర్వహించారు. ఉదయం 7గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. ఐదు గంటల లోపు క్యూలో ఉన్న వారందరికి ఓటు వేసే అవకాశం కల్పించారు. ఐదు గంటల తర్వాత వచ్చిన వారిని బూత్‌ల్లోకి అనుమతించలేదు. హైదరాబాద్, వరంగల్‌తో పాటు ఆయా ప్రాంతాల్లో ఉపాధి కోసం వెళ్లిన వారంతా ఓటు హక్కును వినియోగించుకున్నారు.



గార్ల: సీతంపేటలో వృద్ధురాలిని తీసుకెళ్తున్న ఏఎస్సై రవీందర్



గూడూరు: సిరా చుక్క చూపుతున్న వృద్ధురాలు



బయ్యారం: ఓటు హక్కు వినియోగించుకున్న బిందు



ఓటు వినియోగించుకున్న శ్రీకాంత్ రెడ్డి, బిందు



కేసముద్రంస్టేషన్‌లో బారులుదీరిన ఓటర్లు



కురవి: సీరోలు మండల కేంద్రంలో..



మహబూబాబాద్ రూరల్ : రేగడితండాలో బారులుదీరిన ఓటర్లు



చిన్నగూడూరు: మేఘ్యాతండాలో..



కేసముద్రం: ఓటు హక్కు వినియోగించుకున్న అయ్యప్ప మాలాధారులు



గార్లలో వృద్ధుడిని తీసుకువస్తున్న సిబ్బంది



కొత్తగూడ: చెరువుముందుతండాలో ఎండలో నిల్చున్న ఓటర్లు



నెల్లికుదురు: ఓటు వినియోగించుకునేందుకు క్యూలో ఉన్న మహిళలు